# జిల్లాబోర్డు ఎలక్షన్లు
## మన కర్తవ్యం

### నేటిఅసంతృప్తి యెంతవరకు?

రెండువందల సంవత్సరములనుండి దాసిపత్యములో మగ్గినమా ప్రతిక్రియలలో యెప్పటి కప్పుడు తృప్తిపడుచుండిన మనకు యీనాటి క్రొత్తపరిస్థితులకు అలవాటైనంతవరకూ, మన బాధ్యతల గుర్తించువరకూ అసంతృప్తిగానే వుండగలదు. దానికితగినట్లు యుద్ధానంతరసమస్యలకు మనఓపిక ఒరిపిడిరాయైనది. ప్రపంచమే ఆహారమునకు అటమటపడుచుండ మన భారతదేశనాయకులు ప్రపంచ మెచ్చుకొనునట్లు ఆహార సమస్యను పరిష్కరించుచున్నారు. మరి రెండేళ్ళలో స్వయంపోషక భారతావని కాగలదు. అట్టి కాంగ్రెసుసంస్థ కృషిని ప్రపంచమే మెచ్చుకొనుచుండ మనము ప్రస్తుత పరిస్థితుల కలవాటుపడుటకు బదులు కాంగ్రెసుపై తప్పులెన్నుట కృతజ్ఞత కాజాలదు.

### దుష్ప్రచారకులెవరు?

నేటిపరిస్థితుల గమనించియు మన రాష్ట్రపత్రికలలో దుష్ప్రచారము సల్పుచున్న వ్యక్తులగూర్చి వ్రాయుటేమ. బ్రిటిషువారీ దేశములోనున్నప్పుడు వారినే చిరస్థాయిగానుంచి స్వలాభములకు, కర్తవ్యములకు క్షణక్షణము తెల్లవారి అడుగులకు మడుగులొత్తి జాతీయవాదుల హింసించిన పెద్దలు జస్టిస్‌పార్టీప్రముఖులు. ఏదోరూపముగా కాంగ్రెసుపై అసంతృప్తిని దుష్ప్రచారముచేసి అదను చూచి స్వతంత్రప్రభుత్వమును చేజిక్కించుకొన జూచుచున్నవారే యీనాడు స్వతంత్రులను పేరుతో కాంగ్రెసుపై కత్తికట్టినారు. ఆంధ్రరాష్ట్రములో అన్నిచోట్ల యీజస్టిస్‌పార్టీ మారురూపముతో బయల్పడినది. పాపం వారి పెట్టెరంగులనుకూడ మార్చుకొనుటకు యిష్టపడలేదు. ఈపోటీలలో కాంగ్రెసువారున్నారను అపవాదు కూడకలదు. నిజమే. కాని వారు యేనాటి కాంగ్రెసువారు? స్వాతంత్ర్యము వచ్చినతరువాత కాంగ్రెసులోదూరినవారు. కాంగ్రెసులో సేవ చేయుటకిప్పు స్వార్థమునకు తావులేదనిగుర్తించి నేడు కాంగ్రెసునుండి వెలుపలికిపోవుచూ కాంగ్రెసు పోయినది - పడిపోయినదని ప్రేలుచున్నారు. కాంగ్రెసునుండి బరతరఫువారులు పోయినంతమాత్రాన కాంగ్రెసు యెక్కడకుపోతుంది! కాంగ్రెసుప్రతిష్ఠ దానివిలువ, దానిశక్తి, దానిసేవాతత్పరత యెన్నటికీ పోజాలదు. దీనిని నేటి స్వతంత్రనామధేయులైన జస్టిస్‌పార్టీవారు గ్రహించునట్లుచేయుటయే నేడు ప్రజలబాధ్యతయైయున్నది. అందులకు యీ జిల్లాబోర్డు ఎన్నికలు యెంతయు సహాయకారికాగలవు. మంచి సమయమునకే వచ్చినవిగనుక కాంగ్రెసుపై కత్తికట్టిన యీ శాసనవాదులకు ఇప్పుడే తగుజవాబు చెప్పి కాంగ్రెసునకు అండగా నిలవాలి.

### కాంగ్రెసు ఏమిచేసినది?

స్వాతంత్ర్యమును సంపాదించినతరువాత యీ కొద్దివ్యవధిలో కాంగ్రెసు పలురకములలో దిగ్విజయముతో ముందుకుపోవుచున్నది. ఒకప్రక్క భారతదేశం విభజించుటచే కలిగిన అవాంతరములను ప్రపంచం దిగ్భ్రమచెందునట్లు తప్పించుకొని ముందుకు సాగిపోవుచున్నది. మన దేశమందలి నవాబులను, జమీందార్లను ప్రజలలోకలిపి ప్రభుత్వాన్ని కేంద్రీకరించి అచ్చటిప్రజలను రక్షించినది. మరియు రాష్ట్రీయంగా జిల్లా జిల్లాకు, తాలూకాతాలూకాకు, గ్రామగ్రామానికి సదుపాయాలు కలుగజేయుచున్నది. గాంధీగారిసిద్ధాంతం ప్రకారం ప్రజాభ్యుదయముకొరకు శాయశక్తుల కృషిచేసి దేశమునుద్ధరించింది.

—తరువాయి 7 పేజీలో

## గుంటూరు రాజకీయాలు

( 8 పేజీ తరువాయి )

నారాయణగారి ప్రభావం. యీవిధంగా జిల్లా కాంగ్రెసు కమిటీ రెండు, మూడు ముఠాలుగా ఏర్పడి ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు.

యిక మంత్రివర్గ వ్యతిరేక పక్షంవారు, యీ ముఠాల్లోవారు. ఎవ్వరువచ్చి కలిసిన తమ తమ ప్రత్యేకతలు, ఆశలకు అంతరాయాలు కల్గుతాయేమోనని కలుపుకోవడమూ, మానడమూ అనే చర్చతోనే కాలంగడుపు చున్నారు. యీ జిల్లాబోర్డు ఎన్నికలలోనే యీరంగులన్నీ బయటపడుతాయి.

వెంకట్రామయ్యగారిపైన చేబ్రోలువారు సోషలిస్టుపార్టీ అభ్యర్థిగా నాగేశ్వరరావుగారు పోటీ నిలబడ్డారు. యిది మొదట నాంకేవాస్తే పోటీ చేశారు. యిప్పుడు గడ్డు తేలుతున్నది. స్వతంత్రదినోత్సవంనాడు, వెంకట్రామయ్యగారు ఉపన్యసిస్తూ కమ్యూనిస్టులు, సోషలిస్టులు ఒకే సాంఘిక జాతికి చెందినవారుఅన్నాడట. దీంతో సోషలిస్టులు, తీవ్ర స్వరూపందాల్చారు. వెంకట్రామయ్యగారు పెద్ద బ్లాకుమార్కెటు వ్యాపారస్తుడని వ్యక్తిగత ప్రచారం ప్రారంభించారు ఎంత ప్రచారంచేసిన ఆగ్రామంలో కాంగ్రెసు అభ్యర్థి ఓట్లో ప్రత్యర్థికి పదోవంతుకూడరాదు.

పౌతు రామిరెడ్డిగారిపై పోటీఉన్న అభ్యర్థిని లక్ష్మీనారాయణ, పౌతురామిరెడ్డిగారలు ఉపసంహరించుకోవలసినది అడిగారట. రేపో మాపో ఉపసంహరణ జరుగుతుందని, అయితే సెంట్రల్ స్టోర్సు ఎన్నికలయ్యేవరకు ఉపసంహరించుకోరని అంటున్నారు.

యిదేతాలూకాలో మంగళగిరిఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థికిపోటీగా నలుగురుచేశారు. యీనలుగురు సమావేశమై ఒక్కరుగా వుంటే బాగుంటుందని చర్చ. ఒకరు తటస్థకులాలవారిని కాంగ్రెసుకు పోతాచేమో, నలుగురుఉండి మనకొచ్చేవి పంచుకోవడం జరుగుతుందని ఎకొచ్చిన కష్టమని దిక్కు తోచక ఆలోచిస్తున్నాడట. పాపం సోషలిస్టు పార్టీవారుకూడ కాంగ్రెసుకు వ్యతిరేకంగా పని చేస్తున్నారు. ఏమైనాఫలితంశూన్యం.

పల్నాడుతాలూకాలో కావూరివెంకయ్య గెలవడం కష్టమంటున్నారు. యీయనసేవలో అగ్రగణ్యుడు. యీయన ఓడిపోవడమంటే కాంగ్రెసుకు తీరనినష్టం. అందువలన జిల్లాలోనున్న ముఖ్యులందరు పోయి గెలిపించడం అవసరం.

సత్తెనపల్లితాలూకాలో సింగం పుల్లారెడ్డిగారిపైన సోషలిస్టుకార్యదర్శి లక్ష్మయ్యగారు పోటీ! పుల్లారెడ్డిగారు, గెలవలేను మానుకుంటానని బెదరిస్తున్నాడట. డబ్బులుఅయి పోతాయనా లేక యిలా బెదరిస్తే ఎవరైనా ఖర్చుపెట్టాలనియో! నేనుకాంగ్రెసుకు దరఖాస్తుచేయలేదు, నన్ను సెలక్టుచేయవలసిందిగా ఎవ్వరినీ అడుగలేదని అంటున్నారు. యిష్టంలేనివాడు నామినేషను వేయకపోతే బాగుండేది. అసలు ఎవ్వరైనా ఖర్చుపెడితే బాగుంటుందని వారిఆశ.


★ నెల్లూరు మణిటాకీస్‌లో ★

2-9-49 నుండి 2వ వారం




భక్త శ్రీయాళ

సుందరమ్మ - ఋష్యేంద్రమణి - సి. యస్. ఆర్. - గగ్గయ్య. - నటించారు.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparaiuvari St., Nellore